# నవభూమి హైదరాబాద్

14 జనవరి,2024 మంగళవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# 4 సంక్షేమ పథకాలు 45 వేల కోట్లు ఖర్చు

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ 4 పథకాలపై ఖమ్మం, భద్రాద్రి జిల్లా ల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ సంక్రాంతి గొప్ప పండుగ నాలుగు సంక్షేమ పథకాలకు 45 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం ఎక్కడ, ఎవరికి, ఎలాంటి అనుమానాలు లేకుండా లోతుగా చర్చించి పథకాలు రూపొందించాము గ్రామ సభలోనే లబ్ధిదారుల ఎంపిక, అనుమతి పత్రాల మంజూరు సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలది కీలకపాత్ర రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల పేర్లు, నగదు మొత్తము వివరాలు గ్రామాల్లో భారీ ఫ్లెక్సీలు పెట్టి ప్రచారం చేయాలి లబ్ధిదారుల తుది జాబితాకు ఇన్చార్జి మంత్రి ఆమోదం తప్పనిసరి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ సంక్రాంతి గొప్ప పండుగలా చరిత్రలో నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన 4 కొత్త సంక్షేమ పథకాల అమలు సమీక్ష సమావేశము లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 కే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణం, హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్, 200% కాస్మోటిక్స్ చార్జీలు పెంచడం, వరి ధాన్యానికి 500 బోనస్ వంటి చారిత్రాత్మక పథకాలు ఈ రాష్ట్రంలో అమలు అవుతున్నాయి అన్నారు. వీటితోపాటు ఈ సంక్రాంతి నుంచి అతి ముఖ్యమైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తుంది అన్నారు. ఈ నాలుగు పథకాల అమలుకు సుమారు 40 నుంచి 45 వేల కోట్ల అధిక భారం రాష్ట్ర ఖజానాపై పడుతుంది అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ముందుకు వెళుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 2000 కోట్లు, రైతు భరోసా కు 19 వేల కోట్లు చొప్పున ఖర్చు చేసుకుంటూ ముందుకు పోతామని తెలిపారు. ఈ నాలుగు కొత్త పథకాల అమలులో ఎక్కడ ఎవరికి సందేహాలు అవసరం లేదని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సంబంధించి విధి విధానాలు లోతుగా చర్చించిన తర్వాతే రాష్ట్ర క్యాబినెట్ ప్రకటన చేసిందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నిటికీ పరిమితి లేకుండా ఎకరాకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తాం అన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది అన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా, వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకాన్ని అమలు



చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు తీసుకున్న కుటుంబం కనీసం 20 రోజులు పని చేసి ఉండి సెంటు భూమి కూడా లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సైతం పూర్తిగా అర్హులనే ఎంపిక చేస్తాం అన్నారు. ఇచ్చిన మాట మేరకు దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రెండు నెలల వ్యవధిలో రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లోకి 22 వేల కోట్లు జమ చేసినప్పటికీ పెద్దగా ప్రచారం జరగలేదు. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల నుంచి అమలు చేయబోయే నాలుగు కొత్త పథకాలకు గ్రామ సభలు ఏర్పాటు చేసి అందరికీ తెలిసే విధంగా పథకాలు అందజేయాల్సిందిగా అధికారులను ఆదేశించా రు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక, ఖరారు జరుగుతుంది. గ్రామసభల్లోని అర్హులైన వారికి ఈ నాలుగు పథకాల అనుమతి పత్రాలు అధికారులు, ప్రజా ప్రతినిధులు అందజేస్తారు అని తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం సంక్షేమ పథకాలు అమలు అవుతున్నా యా లేదా అనేది ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షిస్తాయి, ఇందిరమ్మ కమిటీలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలి, సంక్షేమ పథకాల అమలులో వీరు కీలకం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మండలాన్ని మూడు భాగాలుగా విభజించుకుని గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ సభ నిర్వహణ సమయంలో మంచి వేదిక, మైక్ సెట్, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉండాలన్నారు.

లబ్ధిదారుల గుర్తింపు, అర్హుల జాబితా అన్నీ కూడా జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం ఉండాల్సిందే అని తెలిపారు. రైతు రుణమాఫీ పథకం కింద గ్రామంలో లబ్ధి పొందిన రైతుల పేర్లు, వారు పొందిన లబ్ధి నగదు మొత్తం వివరాలను ఒక ఫ్లెక్సీ పై వేసి గ్రామ సెంటర్లో ప్రదర్శించాలన్నారు. ఇదే తరహాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల పేర్లు, వారు పొందిన నగదు మొత్తాన్ని అందరికీ కనిపించేలా పెద్ద అక్షరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని. మొత్తం మూడు పథకాలకు సంబంధించి మూడు ఫ్లెక్సీలు, విడివిడిగా పెద్దగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకాల అమలులో కలెక్టర్లకు ఎలాంటి సందేహాలు ఎదురైనా జిల్లా ఇన్చార్జి మంత్రితో మాట్లాడి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## నిషేధిత చైనా మంజా విక్రయదారులపై కేసులు

**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి** నిషేధిత చైనా మంజాలపై నగర టాస్క్‌ఫోర్స్ విభాగం, స్థానిక పోలీసులతో కలిసి నాలుగు నెలల్లో 107 కేసులు నమోదు చేసిందని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపారు. ఈ మేరకు సోమవారం టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావు విలేకరుల సమావేశంలో వవరాలను వెల్లడించారు. సింథటిక్ నైలాన్, గ్లాస్ కోటింగ్‌తో తయారు చేసిన పతంగుల దారాలతో మనిషులతో పాటు జంతువులు, పక్షుల ప్రాణాలకు హాని జరుతుందని, ఈ నేపథ్యంలో చైనా మంజాలపై నిషేధం ఉందన్నారు.అయినా కూడా కొందరు వ్యాపారులు చైనా మంజాలను తెచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే గత అక్టోబర్ నెల నుంచి జనవరి 13వ తేదీ వరకు నగరంలోని ఏడు జోన్లలో స్థానిక పోలీసులతో కలిసి 107 కేసులు నమోదు చేసి 148ని అరెస్ట్ చేసినట్లు వివరించారు.

# రేపటి నుంచే ఇంటర్నేషనల్ కైట్ స్వీట్ ఫెస్టివల్

- ప్రారంభించనున్న పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి-** జనవరి 13 నుంచి 15 వరకు ఉత్సవాల నిర్వహణరంగు రంగుల గాలిపటాలతో.. కన్నుల పండుగకు హైదరాబాద్ వేదికైంది. ఇందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే అంతర్జాతీయ కైట్ %డ% స్వీట్ ఫెస్టివల్ ను సోమవారం సాయంత్రం 4 గంటలకు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. జనవరి 13 నుంచి 15 వరకు జరగనున్న ఈ కైట్ ఫెస్టివల్ లో అంతర్జాతీయ, వివిధ రాష్ట్రాల కైట్ ప్లయర్లు పాల్గొనబోతున్నారు. పతంగుల పండగతో పాటు స్వీట్ ఫెస్టివల్ ను కూడా నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంప్రదాయ వంటలు, పంజాబ్, గుజరాత్, కేరళ,



మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు ఇంట్లోనే తయారు చేసిన రకరకాల స్వీట్లను ఫుడ్ కోర్టుల్లో ప్రదర్శించి, విక్రయించనున్నారు. మూడు రోజులపాటు జరిగే వేడుకలకు దాదాపు 15 లక్షల మందికి పైగా సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు.

# గల్లీ నుంచి ఢిల్లీ వరకు బలంగా బీసీ నినాదం

**కాచిగూడ-నవభూమి:** ప్రపంచంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పులు మేధావులతోనే సాధ్యమైందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాముని సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ అభినందన్ హెూటల్‌లో రాష్ట్ర స్థాయి బీసీ లెక్చరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ ఉద్యమం అత్యంత బలంగా ఉందని, రానున్న కాలం బీసీ రాజ్యమేనని వెల్లడించారు. బీసీ మేధావులు బలమైన ఉద్యమం చేపడితే పాలకులు దిగివచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. బీసీలకు భిక్షం వద్దు, రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం అత్యంత బలంగా ఉందని, అందుకు రాజ్యాంగాన్ని సవరించి, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద కులాలకు గౌరవం అధికారం ద్వారానే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో 32 మంది జడ్జీలు ఉన్నా..అందులో ఒక్క బీసీ కూడ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.



# రమ్య గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించిన భోగి వేడుకలు

## శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు ఆధ్వర్యంలో భోగిమంటల వేడుకలు



**కూకట్‌పల్లి, జనవరి 13, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా వేయలేనటువంటి భోగి మంటలు రమ్య గ్రౌండ్ లో వేయటం ఎంతో సంతోషంగా ఉందని శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్ బీ కాలనీ 3వ ఫేసు రమ్యగ్రౌండ్ లో తెల్లవారు జామునే భారీ ఎత్తున భోగి మంటలు కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో నిర్వహించారు. ఈ భోగి మంటల కార్యక్రమం లో కేపిహెచ్ బి కాలనీ ప్రజలందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 అడుగుల విస్తీర్ణంతో 30 అడుగుల ఎత్తులో ఈ భోగి మంటలు వేదికని తయారు చేయడం జరిగిందన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాల వారికి తెలియజెప్పడం కొరకు వాటిని కొనసాగింపుగా ఈ యొక్క కార్యక్రమాలన్నీ గత కొన్నినేళ్లు గా రమ్య గ్రౌండ్ లో జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, రమ్యగ్రౌండ్ మిత్ర బృందం, సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# ప్రముఖ సినీ నటి జి కల్పలతను కలిసి భోగి పండుగ శుభ్హాంక్షలు తెలిపిన. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రొడ్యూసర్ ముప్పు బిక్షపతి



**ఖైరతాబాద్, జనవరి 13 (నవభూమి ప్రతినిధి )-** భోగి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రొడ్యూసర్ గౌరవ. . ముప్పు బిక్షపతి జూబ్లీహిల్స్ లోని శివాలయం లో పుష్ప2 చిత్రంలో హీరో అల్లు అర్జున్ తల్లి పాత్రలో నటించిన నటులు గౌరవ జి. కల్పలత ని బిక్షపతి మర్యాదపూర్వకంగా కలిసి. భోగి. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# భోగి పండుగలో పాల్గొన్న, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్-నవభూమి:** భోగీ పండుగ సందర్భంగా భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన జిహెచ్ఎంసి కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు



## ఆసుపత్రి ఉన్నతి కోసం కృషి చేస్తున్న

# సిబ్బంది మా కుటుంబ సభ్యులతో సమానం

- కూకట్‌పల్లి రాందేవ్ రావ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్
- ఆసుపత్రిలోని 350 మంది సిబ్బందికి నూతన వస్త్రాల బహుకరణ





**కూకట్ పల్లి, జనవరి 12, (నవభూమి ప్రతినిధి) :** ఆసుపత్రి ఉన్నతి కోసం కృషి చేస్తున్న సిబ్బంది మా కుటుంబ సభ్యులతో సమానమని కూకట్ పల్లి రాందేవ్ రావ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. కూకట్ పల్లి రాందేవ్ రావ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, లక్ష్మీ కమలాకర్ వారి తల్లిదండ్రులైన స్వర్గీయ కె. కృష్ణారావు, కె. కమలల జ్ఞాపకార్థం ఆసుపత్రిలోని 350 మంది ఓ పి డి సిబ్బంది కి, ఆయమ్మలకు, సెక్యూరిటీ సిబ్బందికి, ఆసుపత్రి లోని మిగిలిన సిబ్బందికి ఈ సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కీర్తిశేషులు అయిన మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారికి నూతన వస్త్రాలను బహుకరించడం తమకు చాలా ఆనందాన్ని కలుగ చేస్తుందని తెలిపారు. ఈ సంక్రాంతి పర్వదినాన్ని మా కుటుంబంలో ఒక భాగమైనటువంటి రాందేవ్ రావ్ హాస్పటల్ సిబ్బందితో కలిసి జరుపుకోవటం ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించినటువంటి హాస్పటల్ సీఈవో డాక్టర్. యోబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బందికి, మీడియా మిత్రులకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాందేవరావ్ హాస్పటల్ అడ్మిన్ మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు

# రజకుల ఐక్యత ఆత్మగౌరవం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మహా పాదయాత్ర

- రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి రజక



**ఖైరతాబాద్, జనవరి13 (నవభూమి ప్రతినిధి)-** రజకుల ఐక్యత ఆత్మగౌరవం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మహా పాదయాత్ర : రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి రజక హైదారాబాద్: సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అలగదొక్కబడుతున్న రజకుల్లో ఐక్యతను తీసుకువస్తూ ఆత్మగౌరవాన్ని సాధించుకొని ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని లక్ష్యంతోనే రజక సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహా పాదయాత్రను చేపట్టనున్నట్లు రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి రజక తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో సమాజంలో సేవ కులంగా పరిగణించబడుతున్న రజక జాతిని మేలుకొల్పడంతో పాటు వారిని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఐక్యం చేస్తూ రజక ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని లక్ష్యంతోనే తాను ముందుకు సాగుతున్నానని ఆయన తెలిపారు. రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అట్టడుగు వర్గంలో ఉన్న రజక జాతిని మేలుకొలుపు ఎందుకు తాను పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ మహా పాదయాత్రకు ముందుగా గ్రామ గ్రామాన మండలాల వారిగా జిల్లాల వారీగా రజక సంఘం కమిటీలను నిర్మాణం చేసుకొని వాటి ద్వారా పాదయాత్ర విజయవంతానికి ముందుకు సాగనునట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వివక్షకు గురవుతూ అనునిత్యం నిర్బంధాలకు వెట్టిచాకిరికి లోనవుతున్న రజక జాతి బిడ్డలలో ఐక్యతను నింపే ప్రయాణం త్వరలో ప్రారంభం కాబోతుందని దీనికి రజక జాతి మొత్తం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. రాజకీయపరంగా స్థానిక సంస్థలతోపాటు చట్టసభల్లో దామాషా ప్రకారం మనకు రావాల్సిన వాటాను రాబట్టుకోవడంతోపాటు విద్యా, ఉద్యోగ అవకాశాలను మన పిల్లలకు కల్పించేందుకు రజక జాతిని ఐక్యం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలలో అవసరమైన చోట ఉద్యోగ నియామకాలలో రజకులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వెనుకబాటుకు గురైన రజక జాతి పిల్లలకు గురుకుల పాఠశాలలో కూడా వాటాలు కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, దేవాలయాలలో అవసరమైన చోట రజక ఉద్యోగాలను కేటాయించి అర్హులైన రజకులను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గీత చేనేత కార్మికుల మాదిరిగా సమాజంలో ఎంతో విలువైన సేవా వృత్తిని చేపడుతూ సమాజానికి అన్ని రకాలుగా ఉపయోగపడే రజకులకు కూడా 55 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ అందజేయడంతో పాటు ప్రతి గ్రామంలో దోబీగాట్ల నిర్మాణం చేపట్టాలని ఆయన అన్నారు. రజక యువతను ప్రోత్సహించే విధంగా ఉపాధి కల్పించే లక్ష్యంతో డ్రై క్లీనింగ్ సెంటర్ లకు ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షల వరకు రుణ సౌకర్యాన్ని కల్పించి 50% సబ్సిడీ కల్పించాలని ఆయన కోరారు. రజకులను వృత్తి కార్మికులు గా కాకుండా సేవా కార్మికులుగా గుర్తించి బీమా సౌకర్యాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి రజకులను ఐక్యతను తీసుకురావడంతోపాటు సామాజికంగా ముందంజలో నిలపడానికి కృషి చేస్తారని తెలిపారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో అవధులు లేని సంబరాలు

**జూలురుపాడు,జనవరి 13 ( నవభూమి)** దేశంలో అనేక రాజకీయ పార్టీల ప్రభుత్వాలు ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాయని ఏ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ లాంటి వినూత్న పథకాలు అమలు చేయలేదని అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీ లాల్ నాయక్ వెల్లడించారు. ఈ నెల 26 వ తేదీ నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభం కానున్న సందర్భంగా ఆయన నవ భూమి ప్రతినిధి తో ప్రత్యేకంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన లో ఒక వినూత్న పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని ప్రశంసించారు.సెంటు భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వటం చారిత్రాత్మకమైనదని అన్నారు.78 ఏళ్ల స్వాతంత్ర భారత దేశం లో ఇటువంటి పథకం ఇంతవరకు లేదని అది కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమని స్పష్టంచేశారు.విద్యా హక్కు చట్టం,సమాచార హక్కు చట్టం,ఉపాధి హామీ చట్టం,పేదరిక నిర్మూలనకు కట్టుబడి ఇటువంటి గొప్ప పథకాలు కాంగ్రెస్ హయంలోనే వచ్చాయని, ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ప్రభుత్వమని మరొక సారి రుజువైనదని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశ చరిత్రలో చోటు సంపాదించుకుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ లతో ప్రజలు సంతోషంగా ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీ ఖాయమని,కాంగ్రెస్ విజయం నల్లేరు మీద నడకే అని అన్నారు

# వైభవంగా గోదాదేవి అమ్మవారి కళ్యాణోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, లక్ష్మీబాయిలు



**కూకట్‌పల్లి, జనవరి 13, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భోగి నాడు నిర్వహించే గోదాదేవి అమ్మవారి కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, సతీమణి లక్ష్మీబాయి దంపతులతో పాటు వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# మందా జగన్నాథం కుటుంబ సభ్యులను ఓదార్చిన కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి–** చంపాపేటలో మాజీ ఎంపీ మందా జగన్నాథం భౌతికకాయానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మందా జగన్నాథం కుటుంబ సభ్యులను ఓదార్చిన కేటీఆర్గారు కేటీఆర్ జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను మంద జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయింది పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు నాలుగు సార్లు ఎంపీగా అయన అందించిన సేవలు చిరస్మరణీయం వివాదరహితుడు సౌమ్యుడు మందా జగన్నాథం తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి మహబూబునగర్ అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావులు



**కూకట్ పల్లి, జనవరి 13, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి గ్రామం లోని రామాలయం వద్ద గండి మధుసూదన్ యాదవ్ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సోమవారం మృతుడి తండ్రి గండి యాదగిరికి మనోధైర్యాన్ని తెలియచేస్తు, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుబుతిని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి పిల్లల విద్యాభ్యాసానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గూడెపు నాగరాజు, సునీల్ యాదవ్, గండి శ్రీకాంత్ యాదవ్, రాజు యాదవ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకు ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొస్తాము

- సంక్షేమ పథకాలు ఇంటింటికి ప్రచారం చేయాలి
- మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి–** ఖమ్మం జిల్లాకు ఇండస్ట్రియల్ పార్క్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నప్పుడు సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్ వంటి భారీ పరిశ్రమలు ఈ జిల్లాలో ఉండేవి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ఖమ్మం జిల్లాకు పరిశ్రమలు లేకుండా పోయాయి. పరిశ్రమలన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోకి వెళ్లిపోయాయి అన్నారు. ఖమ్మం జిల్లా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడే పరిస్థితి. ఫలితంగా ఇక్కడ చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. ఖమ్మం జిల్లా యువతకు ఉపాధి కల్పించేందుకు ఇండస్ట్రియల్ పార్కు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. తక్కువ డబ్బుతో ఎక్కువ ఎకరాలకు నీళ్లు ఇచ్చే మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసుకోవడం అభినందనీయం అన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వము చేయలేని పనిని ఇందిరమ్మ ప్రభుత్వం చేసింది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని పదిలక్షలకు పెంచడం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్తు, 22 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశాం అన్నారు. ఇవే కాకుండా ఈ పండుగ సందర్భంగా దేశంలో ఎక్కడా లేని రీతిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నము. ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు చెప్పనివి పూర్తి చేస్తున్నాము. వీటన్నిటిని కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి తీసుకువెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# భారతీయ సాంకేతిక సంస్థ - ఐఐటీ

## హైదరాబాద్‌ను సందర్శించిన జేఎన్‌టియుహెచ్ ఉన్నతాధికారులు

- పలు అంశాలపై చర్చించిన వైస్ చాన్సలర్ డా. బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వరరావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డా. బుదరాజు శ్రీనివాసమూర్తిలు
- యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు



**కూకట్‌పల్లి, జనవరి 13, (నవభూమి ప్రతినిధి) :** భారతీయ సాంకేతిక సంస్థ, ఐఐటీ హైదరాబాద్‌ను సోమవారం జేఎన్‌టీయూ హెచ్‌వై, వైస్ చాన్సలర్ డా. వి. బాలకృష్ణారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు సందర్శించారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ హెచ్ ఐఐటీ హైదరాబాద్ మధ్య విద్యా, పరిశోధనా సహకారాన్ని బలపరచడం, ఇన్నోవేషన్, పరిశోధనకు ఆధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం వంటి అంశాలను చర్చించారు. వైస్ చాన్సలర్ డా. వ. బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డా. బుదరాజు శ్రీనివాసమూర్తి తో సమావేశమై అనేక కీలక అంశాలపై చర్చలు జరిపారు అనంతరం వారు మాట్లాడుతూ అధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం ద్వారా దేశంలో సాంకేతికత, ఇన్నోవేషన్, పరిశోధన రంగాలలో ప్రగతిని సాధించడం జరిగిందని అన్నారు. పరిశోధన కార్యకలాపాలను మెరుగుపరచడం, ప్రస్తుత ప్రయోగశాలలను అభివృద్ధి చేయడం, ప్రయోగశాలలను షేర్ చేసుకునే అవకాశాలను పరిశీలించడం, కోర్సు పాఠ్యాంశాల్లో కొత్త సాంకేతికతలను ప్రవేశపెట్టడం, విద్యార్థుల ఉద్యోగావకాశాలు, యూనివర్సిటీ అభివృద్ధిని మెరుగుపరచడం గురించి చర్చించారు. ఈ చర్చల ప్రధాన ఉద్దేశ్యం రెండు ప్రతిష్టాత్మక సంస్థల మధ్య సహకారాన్ని పెంచుకోవడం, సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, అధ్యాపకుల, విద్యార్థుల మార్పిడి ప్రోగ్రామ్ లు అన్నారు. ఈ భాగస్వామ్యం విద్యార్థుల కోసం కటింగ్ ఎడ్జ్ పరిశోధన, టెక్నాలజీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో రెండు సంస్థలు కలిసి పని చేయడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. వైస్ చాన్సలర్ ఈ భాగస్వామ్యంపై ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహకారం జ్ఞానాన్ని పంచుకునేందుకు సహాయకరమైన వాతావరణాన్ని సృష్టించి, రెండు సంస్థలు తమ విద్యా, పరిశోధనా సామర్థ్యాలను పెంచుకుంటాయన్నారు. ఈ భాగస్వామ్యం సాంకేతికత అభివృద్ధి, ఇన్నోవేషన్, పరిశోధనలో రెండు సంస్థల కోసం మంచి అవకాశాలను అందిస్తుందన్నారు. ఇకపైన విద్యా రంగంలో శ్రేష్ఠతను ప్రోత్సహించేందుకు దోహదపడుతుందన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నా రజక జాతి బిడ్డలకు

## భోగి సంక్రాంతి శుభాకాంక్షలు: ముప్పు బిక్షపతి రజక



**ఖైరతాబాద్, జనవరి 13 (నవభూమి ప్రతినిధి** నా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నా రజక జాతి మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆడబిడ్డలకు మేధావులకు పండితులకు అధికార ప్రతినిధులకు ప్రజాప్రతినిధులకు విద్యార్థి సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున భోగి సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ పండుగ ప్రతి ఒక్క రజక కుటుంబంలో కొత్త వెలుగులు తేవాలని అందరు బాగుండాలని ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని నా రజక సోదరీ సోదరులు అందరూ బాగుండాలని నా రజకుల క్షేమం కోసం ఈరోజు జూబ్లీహిల్స్ లో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజ చేయడం జరిగింది నా రజక సోదరీ సోదరులందరూ బాగుండాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను పొందాలని ఆ భగవంతుని ఆశీర్వదించమని అడిగాను నేను ప్రారంభించబోయే మహా రజక పాదయాత్రకు ప్రతి ఒక్కరూ మద్దతిచ్చి సహకరించి మనకున్నటువంటి సమస్యలను అవసరాలను పరిష్కరించుకొనుటకు కలిసికట్టుగా భిన్నత్వంలో ఏకత్వంగా కలిసిమెలిసి నాకు సహకరిస్తారని అందుకు మీకు ఆ ధైర్యం ఆశక్తి ఆ భగవంతుడు ఇవ్వాలని ఈరోజు నేను వెంకటేశ్వర స్వామిని ప్రార్థించడం జరిగింది. మనకున్నటువంటి సమస్యలను పరిష్కరించుకొనుటకు ఆసన్నమైంది మీరుకలిసికట్టుగామనహక్కులనుసాధించుకుందామని ఈ సందర్భంగా తెలియజేస్తూ మళ్లీ ఒకసారి మన రాష్ట్ర రజక సోదరి సోదరులందరికి భోగి సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేను త్వరలో మన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి నా రజక సోదరి సోదరులందరికీ మనకున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం మన డిమాండ్స్ లను అమలుపరిచే వరకు అవసరమైతే అమర నిరాహారదీక్షనైన చేపట్టి మన హక్కులను సాధించుకొనుటకు నాతో పాటు నా రాష్ట్ర రజక సోదరీ సోదరులందరూ సహకరిస్తారని ఆశిస్తూ మీ రాష్ట్ర రజక సహకార సంఘం అధ్యక్షులు: సినీ ప్రొడ్యూసర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పు బిక్షపతి రజక.

## జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను సందర్శించి, జేఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు

**కూకట్‌పల్లి, జనవరి 13, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావులు సోమవారం జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను అధికారికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వైస్ చాన్సలర్ తరగతి గదులు, గ్రంథాలయం, వసతి గృహాలు, భోజనశాల, స్టాక్ రిజిస్ట్రర్లను పరిశీలించారు. ఆయన అన్ని విభాగాలు, వసతి గృహాలలో శుభ్రత, పరిశుద్ధత నిర్వహించడానికి ప్రాముఖ్యతను తెలియజేశారు. అధ్యాపకులు గడియార స్థంభం, ఆడిటోరియం నిర్మాణం, ఫార్మసీ కళాశాల భూమి విస్తరణ కోసం ప్రతిపాదనలు సమర్పించారు. వైస్ చాన్సలర్ ఈ ప్రతిపాదనలను సమీక్షించి, రిజిస్ట్రార్‌తో చర్చించి వాటిని అమలు చేయమని హామీ ఇచ్చారు. అదనంగా, సౌర శక్తి వ్యవస్థ గురించి విచారించిన వైస్ చాన్సలర్, స్థిరమైన శక్తి పరిష్కారాల ప్రాముఖ్యతను వివరించారు. బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశమై, వారి సంక్షేమం గురించి తెలుసుకొని, సౌకర్యాలు, పరికరాలను మెరుగుపరచాలని చర్చించారు. ఈ సందర్శన ఉత్పాదకమైన చర్చలతో, క్యాంపస్ అభివృద్ధి, వృద్ధిపై దృష్టి సారించి ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సునీతా రెడ్డి, ఇతర బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు









## నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులను కల్పిస్తాం

■ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జనవరి 13:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నెలకొని ఉన్న సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అధికారులతో సమావేశాలు నిర్వహించి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులు ఇళ్లలోకి చేరుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇందులో భాగంగానే ఇప్పటికే బహదూర్ పల్లి, డి.పోచంపల్లి, దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని లబ్ధిదారులకు అన్ని వసతులతోపాటు బస్సు సౌకర్యాన్ని కల్పించామని అన్నారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర మిత్రుల ఆహ్వానంతో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న నైజాం బాబులు

■ స్థానిక పిఎసిఎస్ చైర్మన్ జక్కంశెట్టి రామస్వామి ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలకు మిత్రుల ఆహ్వానం





**హైదరాబాద్ 13 జనవరి ( నవభూమి ):** సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు హడావుడి అంతా ఇంతా కాదు. హైదరాబాద్ నగరం అయితే సగం పైన ఖాళీ అవుతుంది. స్వగ్రామాలకు కుటుంబాలతో సహా చేరుకుని బంధుమిత్రులతో సాంప్రదాయంగా వస్తున్న ఆటపాటలతో సంక్రాంతి సెలవులు గడిపేస్తారు. ప్రపంచంలో ఏ మూలో ఉన్న తెలుగువానికైనా సంక్రాంతి జ్ఞాపకాలు మరువ లేనివిగా ఉంటాయని అనడం అతిశయోక్తి కాదు. ఇదంతా ఒక ఎత్తైతే స్థానికులతో పాటు అనేకమంది నగరవాసులు ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే సంక్రాంతి సంబరాలను దగ్గరుండి చూడాలని ఆశిస్తారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్, మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామానికి చెందిన మిత్రుడు జక్కంశెట్టి ప్రసాద్ ఆహ్వానం మేరకు నగరం నుండి కోరని కిరణ్ కుమార్, కోరని మహిపాల్, నర్వ భాస్కర్, రాజశేఖర్,, నిరుడు సర్వేష్ ముదిరాజ్ మిత్ర బృందం కాశీపట్నం గ్రామానికి చేరుకున్నారు. కాళీపట్నం గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ జక్కంశెట్టి రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలలో ఈ మిత్ర బృందం పాల్గొని సందడి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానికంగా నిర్వహించే పోటీలలో నగరానికి చెందిన కోరని కిరణ్ కుమార్ మిత్రబృందం పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి తప్పేంటి?

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
చింతం సదానందం




**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి–** కరీంనగర్ లో నిన్న ముగ్గురు మంత్రుల సాక్షిగా జరిగిన అరాచకాన్ని ఖండిస్తున్నాం. ఆరు గ్యారంటీలపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు ప్రభుత్వాన్ని ఆహా ఓహో అని మాట్లాడారు సంజయ్ కుమార్ ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నారని కౌశిక్ రెడ్డి అడిగాడు. కౌశిక్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేం ఉంది. ముగ్గురు మంత్రులకు అసహనం ఎందుకు. ఇద్దరు ఎమ్మెల్యేలు నిలదీస్తేనే అసహనం వ్యక్తం చేస్తున్న వాళ్లు ప్రజలకు ఏం జవాబు చెప్తారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీని తలపిస్తోంది. కౌశిక్ రెడ్డిపై నాలుగు కేసులు పెట్టారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరేకపూడి గాంధీపై కేసు పెట్టారా? భువనగిరి మా పార్టీ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కేసు ఎందుకు పెట్టలేదు. సంజయ్ సిగ్గు లేకుండా ఇంకా స్పీకర్ ను కలిశాడు.

దమ్ముంటే... సంజయ్ రాజీనామా చేయాలి. సంక్రాంతి బిచ్చ గాళ్ళ లాగా సంజయ్ మాట్లాడుతున్నాడు కౌశిక్ రెడ్డి బానిస లాగా బతకాలి అనుకోవటం లేదు. అందుకే కౌశిక్ రెడ్డిపై ద్వేషం పెంచుకున్నారు. మా మౌనం చేతకానితనం అనుకోవద్దు. దమ్ముంటే రాజీనామా చేయాలి సంజయ్. రాజీనామా చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ తో గెలవాలి. సంజయ్ నీకు ఎందుకు భయం. దళిత బంధు పెట్టి 10 లక్షలు ఇచ్చాడు మా నాయకుడు కేసీఆర్ దమ్ముంటే అది అమలు చేయండి. చేతగాని పాలన ఎందుకు చేస్తున్నారు. ప్రశ్నిస్తే పాపం అన్నట్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

## రైతు భరోసా, భూ భారతితో తీరనున్న రైతుల కష్టాలు

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నేత దుద్దుకూరు

**జూలురుపాడు, జనవరి 13 ( నవభూమి )–** ఇక నుంచి తెలంగాణ రాష్ట్రంలో రైతులు పడుతున్న భూ సంబంధిత ఇబ్బందులు త్వరలో తొలగనున్నాయని వెంగన్న పాలెం మాజీ ఎం పి టి సి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరు మధుసూధనరావు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి రెవెన్యూ చట్టం తో గత ఐదు సంవత్సరాలుగా అనేక భూ సంబంధిత సమస్యలతో కొందరు భూ యజమానులు.

# భౌతికకాయానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి-** చంపాపేటలో మాజీ ఎంపీ మందా జగన్నాథం భౌతికకాయానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మందా జగన్నాథం కుటుంబ సభ్యులను ఓదార్చిన కేటీఆర్గారు కేటీఆర్ జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను మంద జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియ ర్ రాజకీయవేత్తను కోల్పోయింది పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు నాలుగు సార్లు ఎంపీ గా అయన అందించిన సేవలు చిరస్మరణీయం వివాదరహితుడు సౌమ్యుడు మందా జగన్నాథం తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి మహబునగర్ అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం

# హైదరాబద్ క్రికెట్ క్లబ్ క్రికెటర్ బెంజమిన్ దబ్బేట ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పతంగీలు ఎగురవేత



**ఖైరతాబాద్, జనవరి 13 (నవభూమి ప్రతినిధి)-** సంక్రాంతి పండుగలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో కైట్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహణలో భాగంగా దేశవిదేశాల రంగురంగుల గాలిపటాలు గాలిలో రివ్వున ఎగిరాయి. సంక్రాంతి పండుగలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో కైట్ %ం% స్వీట్ ఫెస్టివల్ నిర్వహణలో భాగంగా దేశవిదేశాల రంగురంగుల గాలిపటాలు గాలిలో రివ్వున ఎగిరాయి. హైదరాబద్ క్రికెట్ క్లబ్ క్రికెటర్ బెంజమిన్ దబ్బేట ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పతంగీలు ఎగురవేశారు. కార్యక్రమానికి వచ్చిన ఔత్సాహికులకు సంక్రాంతి శుభాకాంక్షలు అందజేసారు

# తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలి

## బాలానగర్ సీఐ నర్సింహా రాజు



**కూకట్ పల్లి, జనవరి 13, (నవభూమి ప్రతినిధి) :** తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు వారి పండుగ సంక్రాంతి సందర్భంగా తెలుగు ప్రజలకు కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి మీకు సుఖసంతోషాలను, భోగభాగ్యాలను కనుమ కమనీయమైన అనుభూతులను అందించాలని, స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# దుండిగల్ మున్సిపల్ బిజేపి అధ్యక్షులుగా పి.కృష్ణారెడ్డి



**కుత్బుల్లాపూర్ - జనవరి 13:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ బిజేపి అధ్యక్షులగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ లో బిజెపి ని నాయకులు, కార్యకర్తలు కలిసి మరింత బలోపేతం చేస్తానన్నారు .అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి

- అల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్
- అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ జై శంకర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీ
- ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్





**కూకట్ పల్లి, జనవరి 13, (నవభూమి ప్రతినిధి) :** సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ అన్నారు. సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ జై శంకర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి అల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ ముగ్గుల పోటి కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేశారు. మొదటి విజేతగా బి.లక్ష్మి, రెండవ విజేతగా ఆర్.అపర్ణ, మూడవ విజేతగా బి.యామిని విజేతలుగా ప్రకటించి పట్వారీ శశిధర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఈ పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ బహుమతి కూడా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలే అని అన్నారు. ఈ సంక్రాంతి పండుగా అందరూ సంతోషంగా జరుపుకోవాలి అని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నరసింహ, అర్జున్, సూరిబాబు, బాబ్జి, గాఫ్ఫర్, రఫీక్, రాం రెడ్డి, దేవ, మహేష్, సురేష్, గోపి, చందు, మహిళలు దుర్గ, శాంతి, రాధికా, సుజాత, పందు, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మీ, నాగమణి, టీం పట్వారీ పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పండుగ వేడుకలు







**కుత్బుల్లాపూర్ -జనవరి 13:(నవభూమి ప్రతినిధి,)** కుత్బుల్లాపూర్ లో బొగి పండుగ ను వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్, జీడీ,మెట్ల, చింతల్, జగద్గిరిగుట్ట గాజులు రామాపురం, షాపూర్ నగర్,సూరారం, దుండిగల్, గాగిల్లాపూర్, బహూదూర్ పల్లి దూల పల్లి, కొంపల్లి, భౌరంపేట్ , మల్లంపేట్, బాచ్ పల్లి, నిజాంపేట్,ప్రగతి నగర్ బోగి పండుగను ప్రజలు నిర్వహిం చారు.



తెల్లవారుజామునా ఇళ్ళు ముందు భోగిమంటలు, ముగ్గులతో పాటు, బోబ్బమ్మలు పెట్టారు

# సూర్య పత్రిక క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

- హైదరాబాదులోని శ్రీశైలం భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో సూర్య పత్రిక క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది సినీ నిర్మాత రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముప్పు బిక్షపతి హాజరు





**ఖైరతాబాద్ జనవరి 13 (నవభూమి ప్రతినిధి)-** హైదరాబాదులోని శ్రీశైలం భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో సూర్య పత్రిక క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సినీ ప్రొడ్యూసర్ మరియు రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ సూర్య పత్రిక విలేకర్ అంజి స్వామిని పత్రికకు చాలా కృషి చేస్తున్నారు ప్రజలకు ఎంతో చేరువగా ఉన్నారు అని బిక్షపతి మాట్లాడడం జరిగింది

## శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోనే బలరాం నగర్ లో సోమవారం భోగి పండుగ సందర్భంగా జరిగిన శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవం లో డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు జగదీష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ స్వామి,సుందర్ రాజన్,ఉదయ్ సింగ్,గోపాల్ సింగ్,వెంకటేష్ ఆర్మీ,భాస్కర్ నాగరాజ్,కృష్ణ,లక్ష్మి,జయశ్రీ,సుజాత,రవి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు అనిల్ కుమార్ కన్నుమూత



**హైదరాబాద్, జనవరి 13,(నవభూమి న్యూస్):** తెలంగాణ టుడే' ప్రిన్సిపల్ కరస్పాండెంట్‌గా పనిచేసిన సీనియర్ జర్నలిస్టు అనిల్ కుమార్ ఆదివారం అర్ధరాత్రి కన్నుమూశారు. ఆయన వయస్సు 55. హైదరాబాద్,వరంగల్ నగరాల్లో వివిధ ప్రచురణలతో పనిచేసిన అనిల్ కుమార్ 2022లో 'తెలంగాణ టుడే'లో చేరిన తర్వాత అధికార సంబంధిత అంశాలను, బిజెపిని కవర్ చేశారు. దీనికి ముందు, అతను ఆరేళ్లపాటు 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ఉన్నారు. అతను గత12 సంవత్సరాలు పనిచేసిన 'స్వతంత్ర వార్త'లో బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా తన విధులను నిర్వహించారు. అతను 1994లో 'న్యూస్ టైమ్'తో రిపోర్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, హైదరాబాద్‌లోని టి9,చెన్నై, 'ఏ పిటైమ్స్', 'డైలీ హిందీ మిలాప్'తో రిపోర్టర్గా పనిచేశారు.

## బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధుకి జన్మదిన శుభాకాంక్షలు

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**కాప్రా,జనవరి13,(నవభూమి న్యూస్)** భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధు తన జన్మదినం సందర్భంగా సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని వారి ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మధుని శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. అనంతరం 4వ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్,5వ డివిజన్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శాలువాతో సత్కరించి,మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సీఎం రేవంత్ రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు కోరని రాజ్ కుమార్



**హైదరాబాద్ 13 జనవరి (నవభూమి ):** భోగి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ కోరని రాజ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆచార సంప్రదాయాలకు పెద్ద పీట వేసే తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త కాంతులు నింపాలని, తెలుగు వారందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో రాణించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## కుటుంబ సభ్యులకు భోగి శుభాకాంక్షలు



**ఖైరతాబాద్, జనవరి 13( నవభూమి ప్రతినిధి)-** భోగి రోజు పర్వదినమున పటాన్ చెరులోని కుటుంబంలో భోగి పండగ రోజున పిల్లలకు భోగి పళ్లు పోయడం అనాదిగా వస్తున్న ఆచారం, సంప్రదాయం. భోగి పండ్లను చిన్నరుల తలపై పోస్తారు. భోగిపండ్లుగా రేగుపండ్లను పోస్తూ ఆనందంలో కుటుంబీకులు అలాగే కొందరు గాలిపటాలు ఎగురవేస్తారు అందించారు







## అయినవిల్లి వరసిద్ది వినాయకుని దర్శించుకున్న: కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్-నవభూమి:** అయినవిల్లి వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ముగ్గుల పోటీ పాల్గొన్న, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్- జనవరి 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా 127 డివిజన్ గిరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పెరిక శివ సీనియర్ నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ముగ్గులను వీక్షించి గెలుపొందిన వారికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ .శ్రీనివాస్, గురువ రెడ్డి, ప్రకాష్, శ్యామ్, వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, నజీర్, మాధవి రాణి, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు .

## సూరారం కాలనీ వాసుదేవ ఆశ్రమంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం







**కుత్బుల్లాపూర్- జనవరి 13:(నవభూమి ప్రతినిధి)** సూరారం కాలనీలోని వాసుదేవాశ్రమంలో గోదాదేవి రంగనాథ స్వాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ పూజారి సింహాచలం శ్రీధరాచార్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేదపండితులు కందాల వంశీకృష్ణమాచార్యులు కార్తీక ఆచార్యులువేదమంత్రాలతో కన్నులపండువగా జరిగింది. గోదాదేవి, రంగనాథ స్వాముల ఎదుర్కోలుతో ప్రారంభమై కంకణాధారణ, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కళ్యాణం కడురమణీయంగా సాగింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బ్రహ్మానంద రావు వకులాదేవి, తదితరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.